1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152


Good for Health  Best for Readers  THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 201 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 16 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 201 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 16 June 2025 PAGES : 8 PRICE : 3/-

# ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించేది లేదు

**ఏపీ సీఎం చంద్రబాబు**



**అవినీతి రుజువైతే చర్యలు తప్పవన్న సీఎం చంద్రబాబు**

**ఆరోపణలు వస్తే తక్షణ విచారణ**

**10 ముఖ్యమైన ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించాలని ఆదేశం**

**ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 15)**

ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని, జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని, అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి, వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై నిన్న ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్లు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని, సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని సీఎం అన్నారు. సంక్షేమం, ఉద్యోగాల కల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు.

175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించడం మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలన్నారు. చౌక ధరల దుకాణాలను పెంచడం, నగదు లేదా కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ప్రజాభిప్రాయం ఇలా**

పింఛన్ల పంపిణీలో అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటి దగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా పింఛన్ల పంపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటి దగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మంది, పర్వాలేదని 23.1 శాతం మంది చెప్పారన్నారు.

అన్న క్యాంటీన్లు పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారన్నారు. ఆస్పత్రి సేవలు క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారని చెప్పారు.

ఆలయాలలో సౌకర్యాలకు సంబంధించి 68 శాతం దర్శనం బాగుందని, 63.6 శాతం సౌకర్యాలు బావున్నాయని, 77.7 శాతం ప్రసాదం నాణ్యత బావుందని భక్తులు చెప్పారన్నారు. ఏపీఎస్ఆర్టీసీలో శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యం 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం-రూట్ వివరాలపై 61.5 శాతం, 69 శాతం మంది బస్సులు సమయానికి బయల్దేరుతున్నాయని, 69.7 శాతం సమయానికి చేరుకుంటున్నామని, 72.4 శాతం సిబ్బంది ప్రవర్తన బాగుందని, 69.7 శాతం రక్షణ కలిగి ఉన్నాయని చెప్పారన్నారు.

దీపం-2లో ఎక్కువ డబ్బు వసూళ్లు చేయడం లేదని 62.8 శాతం చెప్పారని అధికారులు వివరించారు. నెలనెలా రేషన్ సరుకులు తీసుకుంటున్నామని 75.1 శాతం, నాణ్యత బాగుందని 73.8 శాతం చెప్పారన్నారు. -మిగతా 2లో

## పొగాకు భారంలో.. బోర్డు సగం భరించాలి

**ఆక్వా ఎగుమతులపై అమెరికా సుంకాల భారం తప్పించండి**

**కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను కోరిన సీఎం చంద్రబాబు**

ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానిస్తున్న సీఎం చంద్రబాబు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 15)**

హెచ్‌డీ బర్లీ పొగాకు ధరలు తగ్గిన నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వమే రూ.300 కోట్లతో 20 మిలియన్ కిలోలు కొనాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రం ఖర్చు పెడుతున్న రూ.300 కోట్లలో రూ.150 కోట్లు పొగాకు బోర్డు భరించేలా చూడాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆదివారం ఉండవల్లిలోని నివాసంలో సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోలు, పామోలిన్ దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులపై ప్రతీకార సుంకాలు, మామిడి గుజ్జుపై జీఎస్టీ తదితర అంశాలపై వారు చర్చించారు. బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు చోట్ల పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చంద్రబాబు వివరించారు. పొగాకు ఉత్పత్తి, -మిగతా 2లో

## పేరుకేమో పరామర్శ... చేసింది అరాచకం

**రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీయాలనే జగన్ కుట్రలు**

**పొదిలి ఘటనపై మంత్రి పార్థసారథి ధ్వజం**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 15)**

ఈనాడు, అమరావతి: శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని వైకాపా అధినేత జగన్ చూస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. పొదిలిలో ఇటీవల మహిళలు, పోలీసులపై వైకాపా కార్యకర్తల రాళ్ల దాడిపై జగన్ చేసిన పోస్టుల్ని చూస్తే ఇందులో కచ్చితంగా కుట్ర కోణం ఉందని తెలుస్తోందన్నారు. జగన్ పొదిలికి వెళ్లింది పొగాకు రైతుల్ని పరామర్శించడానికా లేక విధ్వంసం సృష్టించడానికా అని ప్రశ్నించారు. మహిళలు, పోలీసుల మీద రాళ్లు వేయించడం, ర్యాలీలో 'ఎవరైనా రానీ.. తొక్కిపడేస్తాం' అని ప్లకార్డులు ప్రదర్శించడంలో మీ ఉద్దేశమేంటని నిలదీశారు. పొగాకు రైతుల పరామర్శకు వెళ్తే 'రైతులకు న్యాయం చేయాలి', 'పొగాకు రైతులను ఆదుకోవాలి' అనే ప్లకార్డులు ఉంటాయి గానీ 'తొక్కిపడేస్తాం' అని ప్లకార్డులు ప్రదర్శించడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో ఆదివారం మంత్రి విలేకర్లతో మాట్లాడారు. జగన్ ర్యాలీలో మహిళలు, పోలీసులపై జరిగిన రాళ్ల దాడి వీడియోను ప్రదర్శించారు.

**రైతుల మీద కేసులంటూ అసత్య ప్రచారం**

'పొదిలి ఘటనలో పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితులపై గతంలోనే తీవ్రమైన కేసులున్నాయి. -మిగతా 2లో

## దక్షిణార్థ దేశాల గొంతుకకు జీ7 వేదిక

**3 దేశాల పర్యటనలో భాగంగా సైప్రస్ చేరిక**

సైప్రస్‌లో ప్రవాస భారతీయ చిన్నారిని ముద్దు చేస్తున్న ప్రధాని మోదీ



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 15)**

ఢిల్లీ, నికోసియా: కెనడా వేదికగా జరగనున్న జీ7 శిఖరాగ్ర సమావేశం.. ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను, దక్షిణార్థ గోళ దేశాల (గ్లోబల్ సౌత్) గొంతును వినిపించడానికి గొప్ప వేదిక కానుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. శిఖరాగ్ర సమావేశంలో భాగస్వామ్య దేశాల నాయకులతో చర్చలు జరిపేందుకు ఎదురు చూస్తున్నానని తెలిపారు. 3 దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం ఢిల్లీ నుంచి బయలుదేరిన ఆయన సైప్రస్ చేరుకున్నారు. బయలుదేరే ముందు ఒక ప్రకటన విడుదల చేశారు. సీమాంతర ఉగ్రవాదంపై పోరాటంలో భారత దేశానికి మద్దతు ఇచ్చినందుకు భాగస్వామ్య దేశాలకు కృతజ్ఞతలు తెలిపేందుకు, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ప్రపంచ వ్యాప్తంగా అవగాహనను పెంపొందించేందుకు ఈ పర్యటన ఒక గొప్ప అవకాశం అవుతుందని అభిప్రాయపడ్డారు.

**సైప్రస్‌లో మోదీ :** ప్రధాని మోదీ ఆదివారం సాయంత్రం సైప్రస్ చేరుకున్నారు. ఆయనకు లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆ దేశాధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ సాదర స్వాగతం పలికారు. రెండు దశాబ్దాల తర్వాత భారత ప్రధాని సైప్రస్‌కు -మిగతా 2లో

## తల్లికి వందనంతో చంద్రబాబు సరికొత్త చరిత్ర

**పేదలు సంతోషంగా ఉండటం జగన్‌కు ఇష్టం లేదన్న టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ**

**జగన్ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఆరోపణ**

**ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి 'తల్లికి వందనం' జమ చేసిన ఘనత చంద్రబాబుదేనని ప్రశంస**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 15)**

వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు, ఆయన కాలకేయ ముఠాకు రాష్ట్రం అభివృద్ధి చెందడం, పేదవాడు సంతోషంగా ఉండటం నచ్చదని, అందుకే తల్లికి వందనం పథకంపై దుష్ప్రచారం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం మండిపడ్డారు. సూపర్ సిక్స్‌లో కీలకమైన 'తల్లికి వందనం' పథకం అమలయ్యేసరికి పేటీఎం గొర్రెలకు, వైసీపీ నాయకులకు గొంతులో పచ్చి వెలక్కాయ పడిందని, ఏమి మాట్లాడాలో తెలియక అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. -మిగతా 2లో

## దేశంలో నెంబర్ వన్ సీఎం అంటే చంద్రబాబే సుమన్

**సీఎం చంద్రబాబుపై సినీ నటుడు సుమన్ ప్రశంసలు**

**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు నాయకత్వమే కీలకం అని వెల్లడి**

**ఆయన అనుభవం, దార్శనికత రాష్ట్రానికి ఎంతో మేలు అని ఉద్ఘాటన**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 15)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రముఖ సినీ నటుడు సుమన్ ప్రశంసల వర్షం కురిపించారు. చంద్రబాబు తన అనుభవంతో, దార్శనికతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలరని, ఆయన దేశంలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రి అని అభిప్రాయపడ్డారు. ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడుతూ ఆయన ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

"చంద్రబాబు ఒక విజనరీ. ఎలాంటి సంక్షోభం వచ్చినా పరిష్కరించగలిగిన సమర్థుడు చంద్రబాబు. దేశంలోనే నెంబర్ వన్ సీఎం ఎవరంటే చంద్రబాబే. దెబ్బతిన్న రాష్ట్రాన్ని చక్కదిద్దాలంటే చంద్రబాబు వల్లే సాధ్యం... అందుకు ప్రజలు కూడా సహకరించాలి. ఆయనకు కొంత సమయం ఇవ్వాలి. ఏది ముందు చెయ్యాలి, ఏది తర్వాత చెయ్యాలి అనే ప్రాధాన్యతలు ఉంటాయి... మనకు కావాల్సింది ఇప్పుడే జరగాలి అంటే కుదరదు... అందుకోసం వేచిచూడాలి. -మిగతా 2లో

## ప్రభుత్వ శాఖల్లో
# అవినీతి సహించేది లేదు

ఎరువుల లభ్యత ఉందని 60.9 శాతం మంది రైతులు చెప్పారన్నారు. సమయానికి విత్తనాల సరఫరా జరిగిందని 63 శాతం, తమ ప్రాంతంలో డ్రగ్స్ సంబంధిత సమస్య ఉందని 27.4 శాతం, పోలీసులు స్పందిస్తున్నారని 54.5 శాతం, పబ్లిక్ ప్రాంతాల్లో వేధింపులు ఉన్నాయని 27.8 శాతం, పోలీసుల స్పందన బావుందని 59.5 శాతం, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని 56.3 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

రిజిస్ట్రేషన్‌లో స్లాట్ బుకింగ్ ప్రాసెస్‌పై 63.4 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, అవినీతి లేదని 62.3 శాతం మంది చెప్పారన్నారు. ఇసుక రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌పై 70.6 శాతం, లభ్యతపై 67.5 శాతం, ధర పైన 61.1 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, రెవెన్యూ ఎఫ్ లైన్‌పై ఎక్కువ డబ్బులు వసూళ్లు చేయడం లేదని 77.4 శాతం, పాస్‌బుక్ సర్వేలో ఎక్కువ మొత్తం తీసుకోలేదని 75.1 శాతం చెప్పారన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతోందని 61.6 శాతం, పంచాయతీ చెత్త సేకరణ జరుగుతోందని 56.7 శాతం, ఎన్టీఆర్ వైద్య సేవ అడ్మిషన్లపై 86.2 శాతం, సేవలపై 81.3 శాతం, ఆరోగ్య మిత్ర సాయంపై 82.4 శాతం మంది సంతృప్తి వ్యక్త చేయగా అవినీతి లేదని 78.5 శాతం తెలిపారన్నారు.

## పొగాకు భారంలో..
# బోర్డు సగం భరించాలి

మార్కెటింగ్‌ను బోర్డు ద్వారా నియంత్రించేలా చట్ట సవరణ చేయాలని కోరారు. ముడి పామోలిన్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించడం వల్ల రాష్ట్ర రైతులు నష్టపోతున్నారని సీఎం పేర్కొన్నారు. ఈ నిర్ణయం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ లక్ష్యానికి కూడా ఇది ఇబ్బందికరమేనని వివరించారు. సుంకం తగ్గింపు నిర్ణయంపై పునరాలోచన చేయాలన్నారు.

**మామిడి గుజ్జుపై జీఎస్టీ తగ్గించాలి**

ఆక్వా ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావం తీవ్రంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా 27% సుంకం విధించడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రంగంపై ఆధారపడిన రైతులు సహా 8 లక్షల మందిపై ప్రభావం పడుతుందని వివరించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చలు జరపాలన్నారు. మామిడి గుజ్జుపై 12% జీఎస్టీని 5% చేయాలని కోరారు. వివిధ సమస్యలపై కేంద్రమంత్రికి ఆయన వినతిపత్రం అందించారు.

**కేంద్ర సహకారానికి పీయూష్ హామీ: సీఎం చంద్రబాబు**

## మొదటి పేజీ తరువాయి

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఎగుమతులు, దిగుమతుల్లో అగ్రగామిగా మార్చడంలో కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని పీయూష్ గోయల్ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 'పొగాకు రైతులకు కేంద్ర సహాయం, మామిడి గుజ్జుపై జీఎస్టీ తగ్గింపు, ఆక్వా ఎగుమతులు, క్రూడ్ పామాయిల్ దిగుమతులపై సమీక్ష గురించి ఆయన్ను కోరాను. పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, మూడు పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు ద్వారా యువతకు ఉద్యోగాల కల్పన, నైపుణ్య శిక్షణ గురించి చర్చించాం. సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. రాష్ట్రాభివృద్ధి కోసం మేం కలిసి పనిచేస్తాం' అని చంద్రబాబు ఎక్స్ వేదికగా ఆదివారం వెల్లడించారు.

# దక్షిణార్ధ దేశాల గొంతుకకు జీ7 వేదిక

వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. 'సైప్రస్‌లో దిగా. నాకు స్వాగతం పలికిన అధ్యక్షుడికి కృతజ్ఞతలు. భారత్, సైప్రస్ సంబంధాల్లో గణనీయ ప్రగతికి ఈ పర్యటన దోహదం చేయనుంది. ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడులపై మరింతగా కలిసి పని చేసే అవకాశముంది' అని మోదీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

'ఐరోపా కూటమికి ఆగ్నేయ తీరంగా, మధ్యధరా గేట్ వేగా ఉన్న సైప్రస్ తరఫున ప్రధాని మోదీకి స్వాగతం. ఈ చారిత్రక పర్యటన ద్వారా హద్దులు లేని వ్యూహాత్మక భాగస్వామ్యంలో సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నాం. కలిసి మరింత ముందుకు సాగడానికి, పరివర్తనకు, అభివృద్ధికి ఇది నాంది పలకబోతోంది' అని క్రిస్టోడౌలిడెస్ ఎక్స్‌లో పేర్కొన్నారు. సైప్రస్‌లో ప్రధాని మోదీ బస చేసిన హోటల్‌వద్ద ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. వారితో ప్రధాని సమావేశమయ్యారు. వాణిజ్య ప్రముఖులతోనూ ప్రధాని మోదీ భేటీ అయ్యారు. సైప్రస్ పర్యటన అనంతరం.. ప్రధాని మోదీ కెనడా వెళ్లి అక్కడ జరగనున్న జీ7 సదస్సులో పాల్గొంటారు. అక్కడి నుంచి క్రొయేషియా పర్యటనకు వెళ్తారు.

# తల్లికి వందనంతో చంద్రబాబు సరికొత్త చరిత్ర

2019 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఆర్థిక విధ్వంసంతో 2024 ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఏ స్థితికి దిగజారిందో అందరికీ తెలుసని బ్రహ్మం పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతం ఇవ్వాలంటే అప్పు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి జగన్ జమానాలో ఉండేదని, కూటమి అధికారంలోకి వచ్చాక ఏడాదిలోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది, ఒకపక్క అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, సూపర్ సిక్స్ అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఉత్తి బటన్లు నొక్కి డబ్బా కొట్టుకోవడం జగన్ నైజమని విమర్శించారు.

ఎన్నికల ముందు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు నొక్కేసి తనవారికి కాంట్రాక్టు బిల్లులు రిలీజు చేసిన ఘనత జగన్‌దని బ్రహ్మం ఆరోపించారు. జగన్ ఎగ్గొట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ తాను ఇవ్వడమే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం జమ చేసిన ఘనత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్‌దని అన్నారు. పాఠశాలలు తెరిచిన రోజే పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, బెల్టులు విద్యార్థులకు అందించిన ఘనత నారా లోకేశ్‌దని నాదెండ్ల బ్రహ్మం ప్రశంసించారు.

# దేశంలో నెంబర్ వన్ సీఎం అంటే చంద్రబాబే- సుమన్

చంద్రబాబు గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. హైదరాబాద్ ను ఆయన అభివృద్ధి చేసిన తీరు అందుకు నిదర్శనం. ఆ తర్వాత రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ వచ్చారు... కాదనడంలేదు... కానీ హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్ పోర్టు వంటి నిర్మాణాలతో ఒక ఆర్కిటెక్చర్ మ్యాప్ ను ఏర్పాటు చేసింది మాత్రం చంద్రబాబే. ఇవాళ ఏపీ అభివృద్ధి అంటే ఒక పరీక్ష వంటిది. దాదాపు ఎడారి వంటి ప్రాంతాన్ని సుభిక్షంగా తయారుచేయాలంటే ఆయనకు సమయం ఇవ్వాలి... మనమందరం సహకరించాలి.

మనుషులు అన్న తర్వాత తప్పులు ఉంటాయి.. ఎవరూ పర్ఫెక్ట్ కాదు. అయితే ఆ తప్పు పెద్దదా, చిన్నదా అనేది చూడాలి. పెద్ద తప్పు అయితే మాట్లాడాలి, చిన్న తప్పు అయితే పట్టించుకోకూడదు. గత ప్రభుత్వం తప్పులు చేయలేదా? వాళ్లు కొన్ని మంచి పనులు చేశారు, కొంత చెడు కూడా జరిగింది. మనకు మోదీ గారి సహకారం ఉంది. ఆయన అండను వీలైనంతగా ఉపయోగించుకోవాలి" అని సుమన్ పేర్కొన్నారు.

# పేరుకేమో పరామర్శ... చేసింది అరాచకం

అయినా రైతులపై కేసులు పెట్టారంటూ జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. పోలీసుల అదుపులో ఉన్న రావూరి చిన్నవెంకటరాజులు మీద 2006లో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. మరో నిందితుడు షేక్ మజ్నూపై జగన్ ప్రభుత్వంలోనే హత్యాయత్నం, దోపిడీ కేసులు పెట్టారు. వీరితోపాటు మరో 9 మందిపై కేసులు ఉన్నాయి' అని మంత్రి వివరించారు. '40 వేల మందిమి ఉన్నాం. వంద మంది పోలీసుల మీద దాడి చేస్తే వాళు ఏమైపోతారు', 'పోలీసుల మీద ఎదురు తిరుగుతాం.. ఏదైనా చేసేస్తాం' అని జగన్ మాట్లాడుతున్నారు. ఇలాంటివి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. మీకు రైతు సమస్యలపై చిత్తశుద్ధే ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి. జగన్ అసెంబ్లీకి వచ్చిన ఒక్కసారీ పదవి ఇవ్వండని డిమాండ్ చేశారే తప్ప ప్రజా సమస్యలపై ప్రశ్నించారా?" అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టెహ్రాన్‌పై నిప్పుల వాన

### కీలక చమురు క్షేత్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు
### ప్రతి దాడులు చేస్తున్న ఇరాన్ మీరాపితే మేమూ ఆపుతామని ప్రతిపాదన
### స్పందించని టెల్ అవీవ్ భారత్-పాక్‌లానే ఒప్పందం కుదుర్చుకోండి
### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచన



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 15)

ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ నిప్పుల వర్షం కురిపిస్తోంది. సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలే లక్ష్యంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. ఇరాన్ వ్యాప్తంగా దాదాపు 250 లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) ప్రకటించింది. ఇప్పటివరకూ జరిగిన దాడుల్లో 406 మంది ఇరాన్ పౌరులు మృతి చెందారని, 654 మందికిపైగా గాయాలపాలయ్యారని వాషింగ్టన్‌కు చెందిన ఓ మానవ హక్కుల సంస్థ ఆదివారం పేర్కొంది. ఇరాన్ ఆర్థిక మూలాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వ్యూహాత్మకంగా దాడులు చేస్తోంది. చమురు, సహజ వాయు క్షేత్రాలపైనే గురిపెట్టింది. టెహ్రాన్‌లో రెండు చమురు డిపోలు మంటల్లో చిక్కుకున్నాయి. ప్రపంచంలోనే అతి పెద్ద చమురు క్షేత్రమైన సౌత్ పార్స్‌పైనా దాడి జరిగింది. ఈ చమురు క్షేత్రంలో కార్యకలాపాలను పాక్షికంగా నిలిపివేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ కీలక ప్రకటన చేశారు. ఇజ్రాయెల్ దూకుడు ఆపితే తామూ దాడులు నిలిపివేస్తామని పేర్కొన్నారు. దీనికి ఇజ్రాయెల్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు.

మరోవైపు యుద్ధాన్ని ఆపేందుకు తీవ్ర స్థాయిలో కసరత్తు జరుగుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. రెండు దేశాలు దాడులు, ప్రతిదాడులు ఆపి శాంతి ఒప్పందానికి రావాలని తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్'లో పేర్కొన్నారు. భారత్-పాక్ తాను చెప్పిన మాట విని కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇజ్రాయెల్-ఇరాన్ అదే బాటలో నడవాలని సూచించారు. శుక్రవారం నుంచి ఇరాన్ చేస్తున్న దాడుల్లో 14 మంది మృతి చెందారని, 390 మందికి పైగా గాయాలపాలయ్యారని ఇజ్రాయెల్ పేర్కొంది. దాడుల్లో తీవ్రంగా నష్టపోయిన బెట్యామ్ ప్రాంతాన్ని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా తమ పౌరుల ప్రాణాలు తీస్తున్న ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**ఆ ప్రాంతాల్లో ఉండొద్దు: ఐడీఎఫ్**

ఇరాన్ ఆయుధ తయారీ కర్మాగారాల సమీపంలో నివసించే పౌరులు వెంటనే ఆ ప్రదేశాలను ఖాళీ చేయాలని 'ఎక్స్'లో ఐడీఎఫ్ పేర్కొంది. 'మీ భద్రత కోసమే ఈ హెచ్చరిక. దయచేసి ఆయుధ తయారీ కేంద్రాల సమీపంలో నివసించేవారు అక్కడి నుంచి వెంటనే వెళ్లిపోండి. మళ్లీ చెప్పేవరకు ఆ ప్రదేశాలకు రావొద్దు. ఒకవేళ మీరు అక్కడే ఉంటే చాలా ప్రమాదకరం' అని తెలిపింది.

**యుద్ధాన్ని విస్తరించే ఆలోచన లేదు**

అణు స్థావరాలే లక్ష్యంగా గగనతల దాడులకు దిగిన ఇజ్రాయెల్‌పై అంతే స్థాయిలో ప్రతి దాడులు చేస్తున్న ఇరాన్ కీలక ప్రకటన చేసింది. కేవలం ఆత్మ రక్షణ కోసమే 'టెల్ అవీవ్'పై దాడి చేయాల్సి వచ్చిందని అరాగ్చీ తెలిపారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ సైనిక చర్యను నిలిపివేస్తే.. తామూ దాడులు ఆపేస్తామని తెలిపారు. పరిస్థితులు డిమాండు చేస్తే తప్ప ఇజ్రాయెల్‌తో వివాదాన్ని పొరుగు దేశాలకు విస్తరించాలని తాము భావించడం లేదని పేర్కొన్నారు.

**ఇరాన్‌లోని సౌత్ పార్స్ చమురు క్షేత్రంలో ఎగిసిపడుతున్న మంటలు**

**గతంలో ఎన్నో ఘర్షణలు ఆపా: ట్రంప్**

అమెరికా అధ్యక్షుడిగా తొలి ఐదేళ్లలో చాలా ఘర్షణలను నివారించానని ట్రంప్ తెలిపారు. సెర్బియా, కొసావో- ఈజిప్టు, ఇథియోపియాల మధ్య శాంతిని నెలకొల్పానని చెప్పారు. తాజాగా భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం తానే కుదిర్చానని తెలిపారు. 'ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కూడా త్వరలో శాంతి నెలకొంటుంది. చాలా సమావేశాలు, సంప్రదింపులు జరుగుతున్నాయి. నేనూ చేస్తున్నాను. అయితే దేనికీ నాకు ఘనత దక్కడం లేదు. దక్కకపోయినా ఫర్వాలేదు. ప్రజలు అర్థం చేసుకుంటారు' అని ట్రంప్ పేర్కొన్నారు.

**అణు కేంద్రాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి: ఐఏఈఏ**

ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ అణు స్థావరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ) ధ్రువీకరించింది. ఈ మేరకు ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ రఫేల్ గ్రోసి ఐరాస భద్రతా మండలికి వెల్లడించారు. ఇజ్రాయెల్ ధ్వంసం చేసిన వాటిలో నతాంజ్‌లోని ప్రధాన అణు ఇంధన కేంద్రం ఉందని తెలిపారు. ఇస్ఫహాన్‌లోని యురేనియం కన్వర్షన్ కేంద్రం తీవ్రంగా దెబ్బతిందని వివరించారు.

**ఇరాన్‌కు పాక్ సంఘీభావం**

ఇరాన్‌కు పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ సంఘీభావం తెలిపారు. ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో శనివారం ఆయన మాట్లాడారు. ఇజ్రాయెల్ రెచ్చగొట్టే విధంగా దాడులకు పాల్పడుతోందని పాక్ ప్రధాని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడులను తీవ్రంగా ఖండించారు.

**భారత్ విమానాల రూట్ల మార్పు**

ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో భారత్‌కు చెందిన ఎయిరిండియా, ఇండిగో విమానాలు రూట్లను మార్చుకుంటున్నాయి. ఐరోపా దేశాలకు వెళ్లే ఎయిరిండియా విమానాలు ఈజిప్టు, గ్రీస్ మీదుగా ప్రయాణిస్తున్నాయి. ఇరాన్ గగనతలం మూసివేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇక టిబిలిసి, బాకు వెళ్లే ఇండిగో విమానాలు.. ఇంధనం నింపుకోవడానికి దోహాలో ఆగుతున్నాయి. దీంతోపాటు విమానాల ప్రయాణ సమయమూ పెరుగుతోంది.

# రండి... మీరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనండి సీఎం చంద్రబాబు

### ఈ నెల 21న విశాఖలో 'యోగాంధ్ర' కార్యక్రమం
### ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రధాని నరేంద్ర మోదీ
### సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రజలకు ఆహ్వానం
### యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం పెంపు
### కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో నిర్వహించేందుకు సన్నాహాలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 15)

విశాఖలో ఈ నెల 21న 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో 5 లక్షల మందితో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏపీలోని కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో, యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు సోషల్ మీడియాలో స్పందించారు.

"ప్రపంచానికి భారత దేశం ప్రసాదించిన దివ్య వరం%లల% యోగ. ఆరోగ్యాన్నే కాకుండా ఆయుష్షును పెంచే యోగ మన జీవన విధానం కావాలి. ఈ నెల 21న విశాఖపట్నంలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ గారు ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. రండి%లల% మీరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనండి. యోగాను జీవితంలో భాగం చేసుకుందాం%లల% ఆరోగ్యంగా జీవిద్దాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

"ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతగానో తోడ్పడుతుంది. ఈ నెల 21వ తేదీన విశాఖపట్నంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవంలో మన భారత ప్రధాని నరేంద్ర మోదీ గారు పాల్గొంటున్నారు. రికార్డు స్థాయిలో నిర్వహించే ఈ వేడుకను విజయవంతం చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాను. యోగా వ్యాయామం మాత్రమే కాదు మన జీవన విధానం అని చాటిచెప్పండి" అని నారా లోకేశ్ వివరించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



# ఆక్రమణలదారుల చేతిలో ఆర్ అండ్‌బి రోడ్డు



## తూతూమంత్రంగా విచారణ చేసి చేతులు దులుపుకుంటున్న అధికారులు..?

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 15) పుల్లలచెరువు నుంచి వయా మల్లాపాలెం మీదుగా ఎర్రగొండపాలెం వెళ్లే ఆర్ అండ్ బి రహదారి ఆక్రమణుల చేతిలో చిక్కి మూసుకుపోతుంది. అయినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ రహదారికి ఇరువైపులా పంటపొలాలు కావడంతో ఎదురు తాకిళ్ళతో ఏదైనా వాహనం వస్తే తొలిగే పరిస్థితి లేదనే చెప్పవచ్చు. అందువలన తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. ఉదహారణకు గతంలో అదే రహదారిలో పుల్లలచెరువు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బైకు పైన వెళ్ళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ను ఢీ కొని ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు లేకపోలేదు. ఇంత జరుగుతున్న అక్రమణల దరుల పట్ల ఎవరు కూడా ఘట్టింగా వ్యవహారించక పోవడంతో రోజు రోజుకు ఆర్ అండ్ బి రహదారి మరీ మూసుకుపోతుంది. అయినప్పటికీ అటు ఆర్ అండ్ బీ అధికారులు గానీ ఇంటు రెవిన్యూ అధికారులు గాని ఈ ఆక్రమణలను తొలగించేందుకు ముందుకు రాకపోవండం బాధాకరం. గతంలో ఈ రహదారిని చేపట్టినప్పుడు ఈ రహదారకి కావల్సినంత పరిమాణంలో ఇరువైపులా భూములను మార్క్ చేసి సరిహద్దు రాళ్ళను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఆక్రమణ దారులు వేసిన సరిహద్దులను సైతం పెకిలించి ఆక్రమించుకోవడం వారికి పరిపాటిగా మారింది. విచ్చలవిడిగా జరుగుతున్న ఈ ఆక్రమణలు గురించి సంబందీత శాఖా అధికారులను అటు ప్రజలు ఇటు మీడియా ప్రస్తావించినప్పటికీ అధికారులలో ఇంతవరకు కధలిక లేకపోవండం విశేషం . ఇదే పరిస్తితి కొనసాగితే రానురానూ అక్కడ రోడ్డు పూర్తిగా మూసుకుపోయి వాహనాదారులకు ఇబ్బందిగా మారీ జరుగవచ్చుఅని చెప్పవచ్చు. అంతేకాకుండా వాహనాల రవాణా కూడా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడక తప్పదు. అందుకని ఇప్పటికైనా సంబందీత శాఖల అధికారులు దీనిపై దృష్టిసారించి ఈ ఆక్రమణలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### అక్రమార్కుల చేతిలో కాటివీరన్న చెరువుకట్ట



అందులో భాగమైన పుల్లలచెరువు గ్రామ నడిబొడ్డులోని కాటివీరన్న చెరువుకట్ట కూడా గత కొన్ని ఏళ్ల నుంచి పూర్తిగా ఆక్రమణలకు గురై పలు నిర్మాణాలు చేపట్టడమే కాకుండా ఎరువు దిబ్బలు అంక్కడే కొంతమది బహిర్భూమికి వెళ్ళడంతో ఆ కట్టమీదుగా వెళ్ళే పాదచారులకు వాహనాదారులకు దుర్వాసన వెదజల్లుతూ ముక్కున వేలేసుకునే పరిస్తితి నెలకొంటుంది. అసలె ఇటీవల వర్షాలు పడడంతో బహింకరమైన దుర్వాసన ప్రబలి డెంగీ, టైఫాయిడ్, మలేరియా వంటి జ్వారాలు వస్తాయో ఏమో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకుకొంతమంది విద్యార్థులు తరచూ వెళ్ళవలసి ఉండడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ విద్యార్థులకు కూడా ఇబ్బందికరంగా మారింది. దీనిపై ఇటీవల పుల్లలచెరువు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు యుఓఆర్డీకి ఈ ఆక్రమణలు ను తొలగించమని పిర్యాదు చేయడం జరిగింది. అయినప్పటికీ కూడా అటు రెవిన్యూ కానీ ఇటు పంచాయితీకి సంబంధించిన అధికారులు కానీ ఇంతవరకు ఎలాంటీ చర్యలు చేపట్టలేదని ప్రజలు అంటున్నారు. ఇప్పుడే కాదు గతంలో కూడా అనేక పర్యాయాలు ఆక్రమణలను తొలగించమని దర్నాలుకూడా చేపట్టిన దాఖలాలు లేకపోలేదు. ప్రజలు ఎప్పుడైతే ఆందోళనచేయగానే తూతూ మంత్రంగా చర్యలు చేపట్టినట్టు ప్రజల్ని నమ్మించడం అనంతరం ఎప్పటిలాగా వదలి వెళ్ళడం ఇలా జరుతుండడంతో ఆక్రమణలదారులు వారిష్టానుసారంగా రెచ్చిపోతున్నారు. కాబట్టి ఇప్పటికైన ఉన్నతాధికారులు చొరతీసుకోని ఈ ఆక్రమణలదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రాస్తులు కోరుతున్నారు.

# లక్ష ప్రదేశాల్లో యోగ కార్యక్రమాలు

## రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 15)

ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంతో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష ప్రదేశాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. “యోగాంధ్ర- 2025” మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం సింగరాయకొండ మండలం, పాకల బీచ్ లో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పి ఏ ఆర్




దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ యోగా భారతీయ సంస్కృతిలో భాగమని, దీనిని మనందరం ఆచరించాలన్నారు. వన్ ఇయర్...వన్ హెల్త్ పేరుతో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా జిల్లాలో నాలుగు పర్యాటక ప్రాంతాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్దేశించగా ఇప్పటికే గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద, త్రిపురాంతకం దేవస్థానం వద్ద, కొత్త పట్నం బీచ్ వద్ద యోగ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగిందని, ఈ రోజు పాకల బీచ్ నందు యోగ కార్యక్రమాన్ని జరుపుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 21వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటున్నారన్నారు. 21వ తేదీన రాష్ట్రంలోని లక్ష ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జూన్ 21 న జరిగే అంతర్జాతీయ

# పేదింటి బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లు కావాలన్నదే సీఎం చంద్రబాబు స్వప్నం



## గురుకులాల్లో జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్లు 3 నుంచి 10కి పెంచాం

## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

## నీట్‌లో ర్యాంకులు సాధించిన గురుకుల విద్యార్థులకు మంత్రి డోలా అభినందనలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 15)

నీట్‌లో అర్హత సాధించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులను రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందించారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా 143 మంది గురుకులాల విద్యార్థులు నీట్ లో అర్హత సాధించారని, వీరిలో 32 మందికి ఎంబీబీఎస్ విద్యార్థులకు సీట్లు దక్కే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. దేశ స్థాయి

4

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 15)

ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ మండలంలోని పాకాల బీచ్ వద్ద ఇటీవల జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, పర్యాటకుల ప్రాణభద్రతకు బీచ్ వద్ద రూ.15 లక్షలతో నిర్మించిన బే వాచ్ టవర్‌ను ఆదివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ , జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ లు కలిసి ప్రారంభించారు. వాచ్ టవర్ ద్వారా సముద్రతీరంలో భద్రతా అంశాలను పర్యవేక్షించటం, నీటి ప్రవాహాల ఉదృతిని గుర్తించటం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన వంటి చర్యలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రతి పర్యాటకుడు సురక్షితంగా ఇంటికి తిరిగి వెళ్లే విధంగా ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. పర్యాటకులను అప్రమత్తం చేయటానికి బే వాచ్ టవర్ ఉపయోగపడుతుందన్నారు. సింగరాయకొండ, పాకాల బీచ్ ప్రాంతాల్లో గతంలో కొన్ని దుర్ఘటనలు జరిగాయని, వాటిని పునరావృతం కాకుండా నిరోధించేందుకు వాచ్ టవర్ ఏర్పాటు చేయడం జరిగింది. జాతీయ

# సింగరాయకొండ తీరంలో ప్రమాదాల నివారణకు వాచ్ టవర్

## పాకాల బీచ్ వద్ద బే వాచ్ టవర్ ను ప్రారంభించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్, ఎస్పీ ఏ తమీమ్ అన్సారియా, ఏ ఆర్ దామోదర్

జెండా, సింహతలాటం మొదటి సారిగా నిర్మించటం జరిగిందన్నారు. పోలీస్ మరియు కోస్టల్ గార్డ్ సిబ్బంది సమన్వయంతో విధులు, తీరప్రాంత భద్రతపై మరిన్ని చర్యలు, అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాకాల బీచ్ ప్రస్తుతం జిల్లాలో ఒక ప్రముఖ పర్యాటక ప్రాంతమని, ఇలాంటి ప్రదేశాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే గాక, పర్యాటకుల భద్రతా



# లక్ష ప్రదేశాల్లో యోగ కార్యక్రమాలు












యోగ దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది ప్రజలు పాల్గొనేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. దీంతో పాటు 25 వేల మంది పిల్లలు 125 సూర్య నమస్కారాలు చేయబోతున్నారని మంత్రి వివరించారు. ఆరోగ్యం దృష్ట్యా ప్రతి ఒక్కరూ యోగ సాధన చేస్తూ ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని, ఆ రోజున విశాఖపట్నం బీచ్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో యోగ నిర్వహిస్తుందన్నారు. ఆ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి పాల్గొంటారని, అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది ఒక లక్ష ప్రదేశాల్లో యోగ కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తోందన్నారు. జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగస్వాములు అయ్యేందుకు ఇంతవరకు జిల్లాలో 9.60 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదయ్యారన్నారు. యోగాంధ్ర కార్యక్రమం కింద పర్యాటక ప్రాంతాల్లో నిర్వహిస్తున్న యోగ అభ్యసన కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు సింగరాయకొండ మండలంలోని పాకల బీచ్ లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే పర్యాటక ప్రదేశాలు అయిన గుండ్లకమ్మ ప్రాజెక్టు, త్రిపురాంతకం దేవస్థానం, కొత్తపట్నం బీచ్ నందు యోగ కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో యోగాను భాగంగా చేసుకుని ఆరోగ్యమైన జీవితాన్ని పొందాలన్నారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ యోగను మన జీవితంలో భాగం చేయడంతో పాటు యోగ యొక్క గొప్ప తనాన్ని ప్రజలకు తెలియచేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నెలరోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర క్యాంపెయిన్ జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. మంచి ఆరోగ్యాన్ని, మానసిక స్థైర్యాన్ని ఇచ్చే యోగాను ప్రతి ఒక్కరూ సాధన చేయాలన్నారు. యోగ దినోత్సవాన్ని గౌరవ భారత ప్రధాని, వైజాగ్‌లో ప్రారంభించడం జరుగుతుందని, ఈ యోగ కార్యక్రమంలో 5 లక్షల మందితో పాల్గొంటారని తెలియచేస్తూ, అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ ఈ నెల 21న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ రోజు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ప్రదేశాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే ప్రకాశం జిల్లాలో 6,758 ప్రదేశాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2047 నాటికి ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్సవాలు జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ నెల 20వ తేదీన స్వయం సహాయక సంఘాల సభ్యులతో పెద్దఎత్తున యోగ కార్యక్రమాన్ని జరుపుకోనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. అలాగే 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. యోగ గురువు పతంజలి బాల సుబ్రమణ్యం గారి ఆధ్వర్యంలో ఈ యోగాసనాలు నిర్వహించడం జరిగింది. ఈ యోగ కార్యక్రమంలో ఆర్‌డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, ఆయుష్ ఆర్‌డిడి పద్మజాతి, పశుసంవర్ధక శాఖ డిడి రవి కుమార్, బిసి కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వర రావు, మెప్మా పిడి శ్రీహరి, డిపిఓ వెంకట నాయుడు, డిఎస్డిఓ రాజరాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, యోగ సాధకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరాయకొండ తీరంలో ప్రమాదాల నివారణకు వాచ్ టవర్



ఈ వార్తను మొదటి పేజీలో ప్రచురించాలి. ఫొటో నెం. 109, 110, 111, 112

పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం అవసరమన్నారు. ఈ వాచ్ టవర్ ద్వారా సముద్రపు ప్రవాహాలు, కెరటాల ఉధృతి వంటి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందుతుంది. ప్రమాదాలను ముందే గుర్తించి, రక్షణ చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందన్నారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ పర్యాటకులు ఎక్కువగా వచ్చే పాకాల బీచ్ వంటి ప్రదేశాల్లో గతంలో కొన్ని విషాదకరమైన ఘటనలు చోటుచేసుకోవడంతో పలు భద్రతా చర్యలు తీసుకోవటం జరిగిందని, బీచ్ పరిసర ప్రాంతాల్లో పికెటింగ్, పెట్రోలింగ్ జరుగుతోందని, వాచ్ టవర్ ద్వారా సముద్రపు పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుని, పోలీస్ లు తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. తీర ప్రాంతాల్లో భద్రతకు పోలీస్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నమని, సీసీ కెమెరాలు, హెచ్చరిక బోర్డులు, ఎమర్జెన్సీ స్పందన యంత్రాంగాన్ని మరింతగా మెరుగుపరుస్తామన్నారు. పర్యాటకులు తమ భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలను కనీసం పెద్దల పర్యవేక్షణలో ఉండేలా చూడాలన్నారు. బే వాచ్ టవర్ నిర్మాణంలో మరియు అత్యాధునికమైన టెక్నాలజీ సీసీ కెమెరాలు, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం మరియు టైం క్లాక్ అనౌన్స్ సిస్టంను ఏర్పాటు చేసినందుకు సింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్తయ్య, ఎస్ఐ మహేంద్రను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, ఆర్‌డిఓ లక్ష్మీ ప్రసన్న, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, కోస్టల్ సెక్యూరిటీ సీఐ శివన్నారాయణ, ఆర్‌ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, సింగరాయకొండ ఎస్ఐ మహేంద్ర, టంగుటూరు ఎస్ఐ నాగమలేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.






# పేదింటి బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లు కావాలన్నదే సీఎం చంద్రబాబు స్వప్నం

పరీక్షలో గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. పేదింటి బిడ్డలు డాక్టరు, ఇంజనీర్లు కావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు స్వప్నమన్నారు. గురుకులాల్లో జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్లు 3 నుంచి ఈ ఏడాది 10 కి పెంచినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. నాడు జగన్ నాన్నకు ఇంధనం పేరుతో నకిలీ మద్యంతో పేదల నుంచి వేల కోట్లు దోపిడి చేస్తే, నేడు చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పేరుతో పేద విద్యార్థులకు రూ.10 వేల కోట్లు ఇచ్చారని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 15)**

మండలంలోని తోకపల్లి గ్రామంలో గుర్తుతెలియని మృతదేహం ఆదివారం లభ్యమైంది. దీనిపై పెద్దారవీడు ఎస్సై పి.అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచామన్నారు. మృతిని వయసు 45-50 సంవత్సరాల మధ్య ఉంటుందన్నారు , ఎత్తు:5'3", బట్టలు: బ్లూ ప్యాంట్, గ్రీన్ , నలుపు కలగలిసిన గల్లా చొక్కా వేసుకొని ఉన్నాడు. మృతదేహాన్ని గుర్తించేందుకు సహకరించాలని, సమాచారం తెలిసిన వారు పెద్దారవీడు పోలీసులు సంప్రదించాలని కోరారు.



# అభివృద్ధి ప్రధాత చంద్రబాబు

# రాష్ట్రంలో గొడవలు సృష్టించాలన్నదే జగన్ లక్ష్యం

## మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 15)

దివాలా దశలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేనని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున అన్నారు. ఆదివారం మాచర్ల పట్టణంలో యాగంటి మల్లికార్జునరావు తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అభివృద్ధి లేకుండా చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రాన్ని గాడిన పెట్టి అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని కొనియాడారు. డబుల్ ఇంజన్ తో పరుగులు తీస్తూ టిడిపి,జనసేన, బిజెపి కలిసి రాష్ట్రంలోని పారిశ్రామిక రంగాలను అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైన సందర్భంగా రాష్ట్రాన్ని పరిశీలిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని హర్షం వ్యక్తం చేశారు. గత పాలనలో ప్రజలు విసిగిపోయి జగన్ ప్రభుత్వాన్ని 11 సీట్లకే పరిమితం చేసిన ఏమాత్రం ప్రతిపక్షానికి బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అరాచక శక్తులు రెచ్చగొట్టి గొడవలు సృష్టించడం ద్వారా ప్రశాంతతను లేకుండా చేయాలని ప్రతిపక్షం చూస్తుందని తప్పుపట్టారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించిన చంద్రబాబు సర్కార్ చెప్పిన విధంగానే పథకాల అమల్లో అడుగులు వేస్తుందని చెప్పారు. తల్లికి వందనం పేరుతో అర్హులైన పిల్లలు ఎంతమంది ఉన్నా చెప్పిన విధంగా డబ్బులు ఖాతాలో వేసి మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం చంద్రబాబు కూటమి ప్రభుత్వం అని అన్నారు. తల్లికి వందనం కింద 13000 ఖాతాలో జమ చేసి మిగతా 2000 పాఠశాలల అభివృద్ధికి ఖర్చు పెడతామని కూటమి ప్రభుత్వం చెప్పిన విషయం గుర్తు చేశారు. 2000 లోకేష్ తన ఖాతాలో వేసుకున్నాడని జగన్ విమర్శించడానికి తప్పుపట్టారు. గత ప్రభుత్వంలో కూడా పాఠశాల అభివృద్ధి పేరుతో 2000 జగన్ కట్ చేశారని ప్రస్తావించారు. గత ప్రభుత్వంలో ఈ 2000 జగన్ నొక్కేసినట్ల అని ప్రశ్నించారు. అభివృద్ధి పనులతో ముందుకు వెళ్తున్న చంద్రబాబు సర్కారు ను విమర్శించే అర్హత జగన్ కు లేదని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రాణాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్న పట్ల సంతోషం వ్యక్తపరిచారు. ప్రతి సంక్షేమ పథకాన్ని చెప్పిన విధంగా అమలు చేయడం కూటమి ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. పేదలకు ఆకలి తీర్చేందుకు అందుబాటులో తీసుకొచ్చిన అన్న క్యాంటీన్, పేదలకు ఇస్తున్న రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకోవడం ప్రజలు గమనించారన్నారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గాడిని పెట్టడంతో పాటు అభివృద్ధి పనుల పరంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. విద్య,వైద్యం, సాగునీరు,తాగునీరు, రహదారులు వాటి రంగాల్లో ఏడాది కాలంలో ప్రభుత్వం దూసుకు వెళుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఏడు పదుల వయసులోనూ చంద్రబాబు నవ యువకుడిలా ఆలోచిస్తూ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తూ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేలా చేయడంలో విజయవంతం అయ్యారని కొనియాడారు. తండ్రి బాటలోనే కుమారుడు లోకేష్ కూడా రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలయ్యేలా తన వంతు కృషి చేశారని పేర్కొన్నారు. అనవసర విమర్శలు మానుకోకపోతే ప్రతిపక్ష వైకాపాకు రానున్న రోజుల్లో ఉన్న 11 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. బుద్ధి మార్చుకొని వైకాపా అనవసర రాద్ధాంతాలు చేయడం మానుకోవాలని సూచించారు. రానున్న నాలుగేళ్లలో రాష్ట్రంలో విమానాశ్రయాలు ఓడరేవులు మరింత అభివృద్ధి చెంది ఉన్నాయని చెప్పారు. జాతీయ రహదారుల రాకతో రాష్ట్రం పారిశ్రామికంగా మరింత పరుగులు తీయనుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో తిక్క కొండలు, దుర్బకుల ప్రసాద్, గాజుల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ సంతోష్, బాదం బాయ్ పాల్గొన్నారు.

# 34 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 15)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తండ్రి నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం 34 మందికి రూ.21,89,031 సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. చెక్కులు పొందిన వారిలో దొండపాటి అచ్చిరెడ్డి కి రూ.45,000లు, బందారు బాలమోహన్‌కి రూ.1,40,000లు, రామడుగు రాజేశ్వరి కి రూ.1,62,000, నాయుడు సుబ్బారావు కి రూ.85,000, పైడిమర్రి రామలక్ష్మమ్మకి రూ.43,565లు, వెన్న వెంకటేశ్వరరెడ్డి కి రూ.50,700, రాజారపు తిరుపతయ్యకి రూ.55,000, గుడిపాటి జకరయ్య కి రూ.41,984, బత్తుల శ్రీనివాసులు కి రూ.68,055, భీమన బోయిన అల్లూరయ్యకి రూ.30,000లు, నాగం వెంకటేశ్వర్లుకి రూ.31,759లు, జవ్వాజి రంగారెడ్డికి రూ.63,734, మేకల వెంకట రంగమ్మకి రూ.30,000లు, బత్తుల గురమ్మ కి రూ.1,10,000లు, పడుచూరి కుమారికి రూ.1,88,459లు, తురక పెద అల్లూరయ్యకి రూ.54,832లు, ఓర్సు రవణమ్మ కి రూ.44,940లు, ఈర్ల గురవయ్యకి రూ.39,433లు, గొలమారు వెంకటనారాయణరెడ్డి కి రూ.41,136లు, గుండారెడ్డి శేషిరెడ్డికి రూ.25,000లు, వేల్పుల సౌజన్యకి రూ.40,350లు, పెద్దిరెడ్డి కోటిరెడ్డికి రూ.1,27,619లు, చిట్యాల వెంకటనారాయణకి రూ.95,278లు, షేక్ సుభానికి రూ.41,136లు, ఐల రమణమ్మకి రూ.23,920లు, నాగిరెడ్డి శివశంకర్‌రెడ్డికి రూ.30,000లు, అన్నపురెడ్డి ఈశ్వర్‌రెడ్డికి రూ.55,000లు, షేక్ గౌస్ బాషాకి రూ.40,000లు, కందుకూరి వెంకటేష్‌కి రూ.52,900లు, బొబ్బ ఆదిలక్ష్మమ్మకి రూ.17,6941లు, జగతపు సావిత్రికి రూ.1,10,290లు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

---

# దేవరకొండ రత్తమ్మ హత్య కేసులో

# రూ.8.25లక్షల రిలీఫ్ మంజూరు

### చిన్న కూతురు దుర్గకు ప్రభుత్వ ఉద్యోగం,

### పెద్ద కూతురు నాగమణికి ఎస్సీ, ఎస్టీ స్పెషల్ మంత్లీ పెన్షన్

### మూడేళ్ళ నీలం పోరాటం ఫలితం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)

చీమకుర్తికి చెందిన దేవరకొండ రత్తమ్మ అను ఎస్టి ఎరుకుల కులానికి చెందిన మహిళ హత్య కేసు లో మూడేళ్లు దళిత నేత నీలం నాగేంద్ర పోరాట ఫలితంగా బాధిత కుటుంబానికి 8.25 లక్షల రిలీఫ్ మంజూరు జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయ మంజూరు చేసారు. అలాగే చిన్న కుమార్తె పాలపర్తి దుర్గ కు ప్రభుత్వ ఉద్యోగం పెద్ద కుమార్తె పేరం నాగమణి కి ఎస్సీ ఎస్టి స్పెషల్ మంత్లీ పెన్షన్ దళిత నేత నీలం నాగేంద్ర రావు మంజూరు చేయించారు. చీమకుర్తి పట్టణం లో నివసించే దేవరకొండ రత్తమ్మ అను ఎస్టి ఎరుకుల కులానికి చెందిన మహిళా బిసి కులానికి చెందిన మరొక వ్యక్తి తో సహజీవనం చేసేది ఈ క్రమంలో 2022 సంవత్సరం ఫిబ్రవరి 14 న దేవరకొండ రత్తమ్మ హత్య జరిగింది . తొలుత ఈ కేసును చీమకుర్తి పోలీస్ వారు సాధారణ హత్య కేసు గా నమోదు చేసారు. అంతట హతురాలి కుమార్తెలు తమకు న్యాయం చెయ్యాలని దళిత నేత నీలం నాగేంద్ర రావుని ఆశ్రయించారు. వారు చీమకుర్తి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి అప్పటి ఒంగోలు డిఎస్పీ తో నీలం నాగేంద్ర రావు మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ కులానికి చెందిన వారు ఎవరైనా ఇతర కులానికి వారి వల్లన హత్యకు గురైతే ఎస్సీ, ఎస్టీ యాక్ట్ వర్తిస్తుందని డిఎస్పీ కు వివరించారు. అంతట ఈ హత్య కేసును ఎస్సీ ,ఎస్టీ యాక్ట్‌గా మారుస్తూ కోర్ట్ లో మెమో వేయించారు. ఎస్సీ, ఎస్టీ కోర్ట్ లో విచారణ జరిగి ఈ కేసులో నిందితుడు ఐనా గజ్జల శీను అనే వ్యక్తికి యావజ్జీవ శిక్ష గత సంవత్సరం విధించారు.కానీ ఈ కేసు లో రిలీఫ్ మంజూరు చేయడానికి వివాహిత కుమార్తెలు అర్హుల కాదా అనే సంశయం తో రెవిన్యూ అధికారులు కాలయాపన చేసారు. ఎట్టకేలకు 2023 సంవత్సరం లో ముగ్గురు కుమార్తెలు ఏకైక కుమారుడు దేవరకొండ శివ కు దళిత నేత నీలం నాగేంద్ర రిలీఫ్ మంజూరు చేయించి వివాదాలు లేకుండా పంపిణి చేయించారు. కానీ వివాహాలై వేరే కాపురాలు చేస్తున్న కుమార్తెలకు ఉద్యోగం పెన్షన్ ఇవ్వడానికి నిబంధనల పేరుతో కలెక్టరేట్ వారు కొర్రీలు వేశారు. చీమకుర్తి తహసీల్దార్ , మూడు సార్లు పంపించిన రిపోర్ట్ ను వెనక్కి పంపించారు. తహసీల్దార్ ను కాదని మరల ఒంగోలు ఆర్డిఓ ఆర్డిఓ విచారకు ఆదేశించారు. పూర్వపు ఆర్డిఓ సుబ్బారెడ్డి పంపించిన రిపోర్ట్‌ను కూడా కలెక్టరేట్ వారు పరిగణలోకి తీసుకోలేదు. దళిత నేత నీలం నాగేంద్ర రావు కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణను కలిసి ఎస్సీ ,ఎస్టీ అమెండ్మెంట్ యాక్ట్ , ప్రస్తుత అమలు లో ఉన్న రిలీఫ్ చట్టాల ప్రకారం వివహిత కుమార్తెలు ఉద్యోగాలకి పెన్షన్స్ పొండటానికి అర్హులేనని సంబందించిన జివో లు చూపించారు. గతం లో కలెక్టరేట్ వారు చీరాల దేవరకొండ సుబ్బులు 2017 లో జరిగిన హత్య కేస్లులో వారి కుమార్తెలకు ఇచ్చిన ఆర్డర్ కాపీలను జాయింట్ కలెక్టర్‌కు చూపించారు. అంతట పరస్తుత ఒంగోలు ఆర్డిఓ ప్రసన్న లక్ష్మి మరల విచారణ జరిపి రిపోర్ట్ పంపించారు. ఎట్టకేలకు ఎస్టీ ఎరుకల కులానికి చెందిన దేవరకొండ రత్తమ్మ హత్య కేసు లో రిలీఫ్ 8.25 లక్షలు, చిన్న కుమార్తె పాలపర్తి దుర్గ కు ప్రభుత్వ ఉద్యోగం పెద్ద కుమార్తె పేరం నాగమణి కి ఎస్సీ ఎస్టీ స్పెషల్ మంత్లీ పెన్షన్ మంజూరైంది.

## అంకమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి స్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 15)

మండలంలోని వెన్నూరు గ్రామంలో ఐదు రోజులు జరుగుతున్న అంకమ్మ తిరుణాల ముగింపు సందర్భంగా ఆదివారం అమ్మవారిని రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ నిర్వహకులు మంత్రి స్వామికి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గొర్రిపాటి రామయ్య చౌదరి, వెన్నూరు మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## రోషన్ నీఖా కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)

నెల్లూరులో రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి రోషన్ సందానీ కుమారుడు రోషన్ నీఖా ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్ మహమ్మద్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ నాయకులు కఫిల్ బాషా, షేక్ రఫీ, తదితరులు పాల్గొని వరుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

### శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)

శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను గానం చేసారు. గాయకురాలు బొల్లాపల్లి వెంకట ఫణిదీప్తి అన్నమయ్య సంకీర్తనలను మృదు మధురంగా ఆలపించి భక్తులను అలరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు, భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## 16న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 15)
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈ నెల16న సోమవారం కలెక్టరేట్‌లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో , రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల్లో, తహసీల్దార్ కార్యాలయాల్లో అర్జీలను ఇవ్వవచ్చని తెలిపారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలను నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అర్జీల స్థితికి సంబంధించిన సమాచారం తెలుసు కోవడానికి 1100 టోల్ ఫ్రీ నెంబరుకు నేరుగా కాల్ చేయవచ్చునని ఆయన తెలిపారు.

## ఘనంగా శ్రీ షిర్డీ సాయి బాబా సత్సంగ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 15)
కనిగిరి శ్రీ షిరిడి సాయి కళ్యాణ మండపంలో శ్రీ కర్లపూడి కృష్ణ (ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, మనస్తత్వవేత్త) నెల్లూరు వారు ఆధ్యాత్మిక జ్ఞానంతో ఆనందంగా జీవించడం ఎలా? అనే అంశంపై ప్రసంగించారు. శ్రీ సాయి సచ్చరిత్ర లోని అనేక అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సద్గురు సాయి సేవా సమితి, సాయి బాబా ఆలయ కమిటీ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, సద్గురు సాయి సేవా సమితి అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం , బాబా ఆలయ గౌరవ అధ్యక్షులు కుందూరు తిరుపతిరెడ్డి, ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పరపు సత్యాలు, బాలు ఓబుల్ రెడ్డి, విసి రామశాస్త్రి, టంగుటూరు గోవిందరావు, పెన్నా వెంకటేశ్వర్లు, సింగరాజు మలకొండ ఈశ్వరరావు, వాగిచర్ల వెంకటేశ్వర్లు, మండ్ల వెంకటేశ్వర్లు, నాగేశ్వర్ రెడ్డి, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఒంటేరు పెద్దన్న, పి పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్‌కు వరల్డ్ ఇన్ఫ్లుయెన్సర్ అవార్డు





(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 15)
గత 32 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ పులి శ్రీనివాస్ ప్రసాద్‌కు జాతీయ సాక్షరత సమితి వారు, కలకత్తాలో జరిగిన ఓ కార్యక్రమంలో, వరల్డ్ ఇన్ఫ్లుయెన్సర్ అవార్డును ప్రదానం చేశారు. ఆదివారం, కలకత్తాలోని, చిత్రంగడ ఆడిటోరియం నందు, వివిధ రంగాల్లో విశేష అనుభవం గడించిన, పలు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ వ్యక్తులను ఎంపిక చేసి, అవార్డులతో సత్కరించారు. అందులో భాగంగా, సమైక్య ఆంధ్రప్రదేశ్ నుంచి, కేవలం శ్రీనివాస ప్రసాద్ కు మాత్రమే అవార్డు దక్కింది. ఈ అవార్డు క్రింద, జ్ఞాపిక, పతకం, ప్రశంసా పత్రాన్ని, నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్, సత్యజిత్ భట్టాచార్య, భారత చిత్ర నిర్మాణ సంస్థ, పశ్చిమ బెంగాల్ అధ్యక్షుడు సవ్యసాచి ఈ అవార్డును అందజేశారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన జాతీయ సాక్షరత సమితి వారికి శ్రీనివాస ప్రసాద్ ధన్యవాదములు తెలియజేస్తూ, సేవకు ప్రతిరూపమైన, మదర్ థెరిస్సా నడయాడిన కలకత్తా నగరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం, మరచిపోలేని మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందని, వారిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు.

# 24న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి

### ప్రకాశం జిల్లా పర్యటనను జయప్రదం చేయండి
### డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా, జిల్లా ఇన్‌చార్జి గౌతు సత్యేంద్ర బాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)
ఈ నెల 24వ తేదీన ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల రెడ్డి జిల్లా పర్యటనను జయప్రదం చేయలని ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఒంగోలు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా, జిల్లా ఇన్చార్జి సత్యేంద్ర బాబు పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల రెడ్డి జూన్ 9వ తేదీ నుండి ఈ నెల 29వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పర్యటంలో భాగంగా ఈనెల 24వ తేదీ ఒంగోలు రానున్న సందర్భంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలి రావాలని షేక్ సైదా, సత్యేంద్ర బాబు కోరారు 24వ తేదీ నెల్లూరు జిల్లా నుండి మధ్యాహ్నం రెండు గంటలకు ఒంగోలు అంబేద్కర్ భవన్ లో జరిగే జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారని వారు తెలిపారు. షర్మిలా రెడ్డి గారితో పాటు ఈ సమావేశంలో రాష్ట్ర అనుబంధ సంఘాల నాయకులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. షర్మిలారెడ్డి జిల్లా పర్యటనకు సంబంధించి రూట్ మ్యాప్‌ను, మీటింగ్ ఏర్పాట్లును జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో పార్టీ నాయకులుఈ సందర్భంగా పరిశీలించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో నెలకొన్న వివిధ సమస్యలపై చర్చించి ,తీర్మానించి భవిష్యత్తు ఉద్యమాలను రూపకల్పన చేయడం జరుగుతుందని, అలానే జిల్లాలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై వై.ఎస్ షర్మిల రెడ్డి దిశా నిర్దేశం చేస్తారని ,ఈ సందర్భంగా అనేకమంది వివిధ పార్టీల నుండి వై.ఎస్. షర్మిలా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు టీ. నాగలక్ష్మి ,రాష్ట్ర కేకేసి అధ్యక్షులు దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి ,యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవరపల్లి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ వద్దండి మల్లికార్జున్ రావు,జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నం ప్రసన్నరాజు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శన రవి, రాష్ట్ర కేకేసి ప్రధాన కార్యదర్శి సుధీర్ వర్మ, జిల్లా జిల్లా కేకేసి అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసుల్, గోరంట్ల కోటేశ్వరరావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి విరిగినేని వెంకట నరసయ్య, మధు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ ,జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి ,ఒంగోలు, తర్లు పాడు, పొదిలి మండల పార్టీ అధ్యక్షులు టి. బుజ్జి షేక్ హుస్సేన్, కొట్టు వరప్రసాద్ బాబు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు దాసర రవి, వీ. రాజశేఖర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, గిడియన్, బి జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.







# వృద్ధులను గౌరవించడం మన సంస్కృతికి ప్రతిబింబం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 15)
ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ అవగాహన దినోత్సవం సందర్భంగా ఆదివారం కనిగిరి పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, కనిగిరి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్,న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వృద్ధులను వారి వృద్ధాప్యంలో వారి పట్ల వివక్షత చూపుతూ కఠినంగా ప్రవర్తిస్తూ ఉంటారు. వీటి నివారణకు వృద్ధుల పట్ల కరుణ, ప్రేమ, బాధ్యతతో వ్యవహరిస్తూ వారికి సమాజంలో తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు.వృద్ధులను గౌరవించడం, మన సంస్కృతి ప్రతిబింబమని అన్నారు. వయోవృద్ధులపై జరిగే ఏ విధమైన శారీరక, మానసిక, ఆర్థిక, భావోద్వేగ దుర్వినియోగం, నిర్లక్ష్యం ఇవన్నీ దుర్వినియోగం కిందకే వస్తాయని అన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ షాహిద్ మాట్లాడుతూ వృద్ధులను అగౌరవించకుండా, ప్రేమతో ఆదరించాలని కుటుంబంలో వారి విలువ గుర్తించాలన్నారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) వృద్ధులకు లీగల్ సర్వీసెస్ పథకం-2016ను ఏర్పాటు చేసిందని లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987 కింద అర్హులైన వృద్ధులకు ఈ పథకం ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుతుందని అన్నారు.తల్లిదండ్రులు , వయోవృద్ధుల నిర్వహణ , సంక్షేమ చట్టం, 2007, సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్ 14567, న్యాయసేవాధికార సంస్థ హెల్ప్ లైన్ 15100 పై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది రెడ్డి,పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,వివిధ అసోసియేషన్ సభ్యులు, వృద్ధులు, యువత, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి ప్రారంభం కానున్న రక్షణ సువార్త ఉజ్జీవ మహాసభలు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 15)
యర్రగొండపాలెం మండలం గుర్రపుశాల తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో రక్షణ సువార్త ఉజ్జీవ మహాసభలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 16 ,17 ,18 తేదీలలో ప్రతిరోజు ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు ఈ మూడు రోజుల సభలకు ప్రముఖులు దైవజనులు రెవ డా. ఉపేంద్ర రెవ డా. పృథ్వీరాజ్ బ్రదర్ కిరణ్ కుమార్ విచ్చేయుచున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చే వారికి భోజన సదుపాయం కూడా కలదు. గనుక ఎర్రగొండపాలెం మార్కాపురం త్రిపురాంతకం పుల్లలచెరువు పెద్దారవీడు దోర్నాల మండలాల నుండి విశ్వాసులు పాల్గొననున్నారు.
ప్రతి సంవత్సరం కూడా ఇలాగే సభలు నిర్వహించబడుచున్నాయి .
ఈ సంవత్సరం కూడా ముందుగానే గుర్రపుశాలలో పండుగ వాతావరణం నెలకొంది స్థానిక సంఘస్తులు సంఘ పెద్దలు జిపిఎస్ యూత్ ఆధ్వర్యంలో జరుగునని స్థానిక దైవ సేవకులు పాస్టర్ పీటర్సన్ బొప్పూరి ఆదివారం ఓ ఒక ప్రకటనలో తెలిపారు.

### సభలకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సంఘ కాపరి పీటర్సన్ పిలుపు




# శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి







### సింగరాయకొండ సర్కిల్ ఆఫీస్, పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

### స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గించటానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలి




**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 15)**

పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి సింగరాయకొండ సర్కిల్, పోలీస్ స్టేషన్ లను ఆదివారం ఉదయం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆహ్లాదంగా ఉండే విధంగా చూడాలన్నారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు మరియు పలు రికార్డులను తనిఖీ చేశారు. సర్కిల్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. విచారణలో ఉన్న కేసుల యొక్క పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి తెలుసుకున్నారు. దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మహిళలు, చిన్నారుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలి. సర్కిల్ పరిధిలో గ్రామాలలో పోలీస్ అధికారులు తరచూ పర్యటిస్తూ అక్కడి సమస్యలను పరిష్కరించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, దొంగతనాలు, గొడవలు నివారణ కొరకు పాత నేరస్తుల, చెడు నడత వారి యొక్క కదలికలపై నిఘా ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్, ఫ్రెండ్లీ పోలిసింగ్ నిర్వహించాలని అన్నారు. రాత్రిళ్లు పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించి త్వరగా సంబంధిత అధికారుల అనుమతి తీసుకొని డిస్పోజల్ చేయాలన్నారు. సర్కిల్ పరిధిలో ప్రజలకు సైబర్ మోసాలపై, మాదక ద్రవ్యాలపై జరుగు అనర్ధాలపై, రోడ్డు భద్రత నియమాలు, హెల్మెట్ పై అవగాహన, సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే వాటిని ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలను ప్రోత్సహించాలాన్నారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. స్టేషన్‌కు వచ్చిన వారితో ముందుగా మర్యాదపూర్వకంగా, కుటుంబ సభ్యులవలె మాట్లాడి వారి సమస్యకు పరిష్కార మార్గం చూపాలన్నారు. విధుల పట్ల అంకితభావంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, ఆర్‌ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, సింగరాయకొండ ఎస్సై మహేంద్ర, సిబ్బంది ఉన్నారు.



# అమరావతిలో గడ్డి మొక్కను కూడా పీకలేరు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 15)**

ఏపీ రాజధాని అమరావతిలో వైకాపా నాయకులు గడ్డి మొక్కను కూడా పీకలేరని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. 2014 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని తీర్చిదిద్దేందుకు చంద్రబాబు నాయుడు చమటోడ్చారని పేర్కొన్నారు. జగన్ ముఖ్యమంత్రి కాగానే 2019 నుంచి అమరావతిపై విషం కక్కారని విమర్శించారు. 2024 వరకు అమరావతిని చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడిన జగన్ అమరావతి విషయంలో మొదటి నుంచి విషం చిమ్ముతూనే ఉన్నారని చెప్పారు. చంద్రబాబు సర్కార్ తిరిగి 2024లో అధికారులకు రాగానే అమరావతికి ప్రాణం పోయడం ప్రారంభించారని పేర్కొన్నారు. అమరావతి రాజధాని విషయంలో మోడీ సర్కార్ సిద్ధంగా ఉండి పూర్తిస్థాయి సహకారం అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇది జీర్ణించుకోలేని జగన్ తన అన్యాయాలు చేత లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మహిళలను కించపరిచే విధంగా తప్పుడు మాటలు మాట్లాడుతున్న వారికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. దేవతలు కదిలాడిన నేల, శాతవాహనులు పరిపాలించిన రాజధాని, పవిత్ర పుణ్యస్థలమైన అమరావతిలో మహిళలను అవమానించిన వైకాపా నాయకులకు దేవుడే శిక్షిస్తాడని అన్నారు. రాజధాని కోసం అమరావతి రైతులే స్వచ్ఛందంగా భూములు ఇస్తే వాటిని కూడా చెడగొట్టాలని జగన్ చూశారని పేర్కొన్నారు. జగన్ అతను అన్నయ్యలు ఎన్ని కుతంత్రాలు చేసినా అమరావతిలో గడ్డి మొక్కను కూడా కదిలించలేరని ధీమా వ్యక్తం చేశారు. రాను నాలుగేళ్లలో అమరావతి దేశంలోనే ఒక ప్రముఖ రాజధానిగా కనబడుతుందని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం దేశంలోనే అమరావతిని ప్రముఖ రాజధానిగా తీర్చిదిదేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.

# అంబరాన్ని తాకిన విజయోత్సవ సంబరాలు




**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 15)**

ఏపీ ప్రభుత్వం ఏడాది పాలనలో మాచర్ల నియోజకవర్గంలో సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ విజయోత్సవ సంబరాలను వెల్దుర్తి మండల కూటమి నేతలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులు మీదిగా భారీ కేక్ కట్ చేయించి, పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ వరకు సాగిన ర్యాలీ అనంతరం అక్కడే మహిళ సమక్షంలో ఎమ్మెల్యే చేతుల మీదిగా భారీ కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు. అనంతరం విజయోత్సవాలను గుర్తు చేసుకుంటూ కూటమి పెద్దలకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఆదేశాలను పాటించని రేషన్ డీలర్లు

### 15న నేటికి దివ్యాంగులు, వృద్ధులకు పంపిణీ చేయని రేషన్ బియ్యం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 15)**

దివ్యాంగులు, వృద్ధులకు నేరుగా ఇంటింటికి రేషన్ సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను నియోజకవర్గంలో వివిధ రేషన్ షాపులు డీలర్లు దివ్యాంగులు, వృద్ధులకు, ఇంటింటికి రేషన్ సరఫరా చేయలేదు. చివరి రోజు 15వ తేదీ అయినా నేటికీ పంపిణీ చేయలేదు . దీనిపై తక్షణమే ప్రభుత్వ స్పందించి చర్యలు చేపట్టాలని దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు ప్రభుత్వాన్ని కోరారు.

# రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లుకు కౌన్సెలింగ్





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 15)**

ఈ నెల 15న ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ ఎస్ కె ఖాజావలి , కనిగిరి ఎస్ఐ టి శ్రీరామ్, హెచ్‌ఎంపాడు ఎస్ఐ కే మాధవరావు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు కనిగిరి సీఐ కార్యాలయ ఆవరణలో కనిగిరి, హెచ్‌ఎం పాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇక పై ఎలాంటి నేరాల్లో పాల్గొన్న, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలుపుతూ , వారందరి పైన ప్రత్యేకమైన నిఘా పెట్టినట్లు తెలిపారు.

# తల్లికి వందనం లబ్ధిదారులతో ముచ్చటించిన ఎమ్మెల్యే కందుల సతీమణి





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 15)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి మార్కాపురం పట్టణంలోని 3వ వార్డులో తల్లికి వందనం లబ్ధిదారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో కుటుంబంలో ఒక్కరికి మాత్రమే అమ్మబడి వచ్చేదని, నేడు తల్లికి వందనం పథకంలో కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల అకౌంట్లో డబ్బు జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వార్డులో మహిళలు కేక్‌ను కట్ చేసి తమ ఆనందం వ్యక్తం చేశారు. వార్డులో మహిళలు కొంత నీటి సమస్య ఉందని చెప్పడంతో అప్పటికప్పుడే మార్కాపురం మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.



# లారీ, బొలోరా ఢీ

## ఒకరు మృతి

## రెండు వాహనాలు ఢీ కొనడంతో మరో 15 కూలీలకు తీవ్ర గాయాలు












**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 15)**

యర్రగొండపాలెం పట్టణానికి సమీపంలోని కూతవేటూ దూరంలో అనకుంట వద్ద ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మినీ లారీ–బోలేరా వాహనం ఎదురుఎదురుగా వచ్చి ఢీకొన్న సంఘటనలో ఒక డ్రైవర్ ప్రాణాలు కోల్పోగా, 13 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. నంద్యాల నుంచి బొలెరో వాహనం 565 జాతీయ రహదారి మీదుగా మాచర్లకు వెళుతుండగా,అదే సమయంలో యర్రగొండపాలెం మీదుగా దొనకొండ ప్రాంతానికి బొప్పాయి కోతకు బయలుదేరిన ఐషర్ మినీ లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. లారీ డ్రైవర్ శిలా కుమారస్వామి (40) అక్కడికక్కడే మృతి చెందాడు.అతనిది తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూల్ జిల్లా తాళూరు మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.బొలెరొ వాహనం డ్రైవర్ తెలంగాణ రాష్ట్రం మిర్యాలగూడకు చెందిన సందీప్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చెన్నరాయినిపల్లి, గడ్డమీదపల్లి గ్రామాలకు చెందిన 25 మంది బొప్పాయి కూలీల్లో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట, వినుకొండ ఆసుపత్రులకు తరలించారు. ఈ ఘటనా స్థలాన్ని ఎస్ఐ చౌడయ్య పరిశీలించి వివరాలు సేకరించారు. ప్రమాద సమయంలో రెండు వాహనాలు రహదారిపై అడ్డంగా పడిపోవడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ప్రొక్లెయినర్ సహాయంతో వాహనాలను రోడ్డు పక్కకు తరలించి, ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

# 104 ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)**

ఒంగోలు సీఐటీయూ ఆఫీస్‌లో 104ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు కాలమ్ సుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 104 సర్వీస్ లను గతంలో అరబిందో యాజమాన్యం నిర్వహించింది. ఈ సంస్థ రెండు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగులకు రావాల్సిన బకాయి వేతనాలు, ఇతర బకాయిలు చెల్లించాలి. ప్రస్తుతం 104 సర్వీస్ లు నిర్వహిస్తున్న భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం కూడా ఉద్యోగులకు ప్రతీ నెల వేతనాలు



చెల్లించాలి. జిల్లాలో ఖాళీగా ఉన్న స్థానాల్లో సీనియారిటీ ప్రకారం బదిలీలు చేసి మిగతా స్థానాల్లో కొత్త నియామకాలు జరపాలి. 2020 జులైలో జాయిన్ అయిన ఉద్యోగులకు కూడా స్లాబ్ సిస్టమ్ అమలు చేయాలి. గత ఐదేళ్ల నుంచి మరమ్మతులకు నోచుకోని వాహనాలను వెంటనే మరమ్మతులు చేయించాలి. ప్రస్తుత యాజమాన్యం గా వున్నా భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు కూడా ప్రతీ నెల అన్నీ జిల్లాలో కూడా గ్రీవెన్స్ మీటింగ్ నిర్వహించి సమస్యలు పరిస్కారం కి చొరవ తీసుకోవాలి అని అన్నారు.అదే విధంగా 104 వాహనాల్లో క్షయ పరీక్షలకు సంబంధించిన నమూనాలు రవాణా మంచిది కాదు అని వాహనాల్లో గర్భిణీ స్త్రీలను పరీక్షలు చేస్తున్నారు చాలా చోట్ల ఆరోగ్య కేంద్రాలు లేని చోట సిబ్బంది కూడా వాహనాల్లో సేవలు కొనసాగిస్తున్నారు అని ఇది చాలా ప్రమాదకరం అని అన్నారు. ప్రభుత్వం పునరాలోచించికోని దీనిని నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది అని అన్నారు. పై విషయాలు మీద రాష్ట్ర ప్రభుత్వం ,గత, ప్రస్తుత యాజమాన్యం వారు చర్యలు తీసుకోవాలని ఏపీ 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్‌గా తెలిపారు.

# పల్నాడులో ఫ్యాక్షన్ సహించం

## హత్యరాజకీయాలకు చంద్రబాబు వ్యతిరేకి

## గుండ్లపాడు పర్యటనలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 15)**

పల్నాడులో ఫ్యాక్షన్ ను ఎట్టిపరిస్థితిలో సహించబోమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెల్దుర్తి మండలం, గుండ్లపాడు గ్రామంలో ఆదివారం వారు పర్యటించారు. ఇటీవల ప్రత్యర్థుల చేతిలో హత్యగావించబడిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, దివంగత జెవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా బొదిలవీడు గ్రామ శివారులో హత్య జరిగిన ప్రదేశాన్ని ఎంపీ సందర్శించారు. హత్య జరిగిన విధానాన్ని ఎమ్మెల్యే జూలకంటి ఎంపీకి వివరించారు. అనంతరం దివంగత జెవిశెట్టి వెంకటేశ్వర్ల, కోటేశ్వరరావు గృహాలకు వెళ్లి. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి.అన్నీ విధాలుగా పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.జెవిశెట్టి సోదర్ల కుటుంబాల చేస్తున్న ఆర్తనాదలు తనను ఎంతగానో కలిచివేస్తోందని ఎంపీ లావు అవేదన వ్యక్తం చేశారు. ఏడాది కాలంలో పల్నాడు ప్రాంతంలో ఎక్కడ అక్రమ కేసులు, అక్రమంగా అరెస్ట్‌లు, దాడులు లేవని, ప్రశాంతంగా పాలన సాగిస్తున్న ప్రాంతంలో వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని ఎంపీ వాపోయ్యారు. జెవిశెట్టి సోదర్లను హత్య చేసిన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదని, పాత్రదారులు,సూత్రదారులను కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. అసాంఘీక శక్తులపై ఉక్కుపాదం మోపి.పల్నాడులో శాంతిని నెలకొల్పొందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారని ఆయన వివరించారు. త్వరలో చంద్రబాబుతో జెవిశెట్టి కుటుంబ సభ్యులకు భేటీ ఏర్పాటు చేసి.బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఉద్యోగం, పక్కా ఇంటి నిర్మాణానికి ప్రభుత్వంతో పాటు తమవంతు సాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**పల్లెల్లో చిచ్చుపెడితే ఖబడ్దార్**

మాచర్ల నియోజకవర్గంలోని పచ్చని పల్లెల్లో చిచ్చు రాజేయ్యాలని చూస్తే ఖబడ్దార్ అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. జెవిశెట్టి సోదర్ల హత్యలకు చట్టప్రకారం శిక్షలు పడేవరకు పోరాడతామని ఆయన చెప్పారు. వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉండటమేకాకుండా, సమాజక భరోసా కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. అరాచక శక్తులు వెన్నుతట్టే జగన్ రెడ్డి.వారికి ఏదో అన్యాయం జరుగుతోందని ధర్నాలు చేయడం హాస్యస్పందంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు పరిశ్రమలు, పెట్టుబడులు గురించి ఆలోచిస్తుంటే.మరోవైపు జగన్ రెడ్డి ప్రాంతాలు, మతాలు, కులాల మధ్య చిచ్చురేపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51,
NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939,